بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము - బైతుల్ ఫుతూహ్ - లండన్

దివి: 02.05.2014 నజారత్ నస్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

దైవ జ్ఞానము, దైవ ప్రేమ పద్ధతులను, అల్లాహ్ ఉనికి వాస్తవమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వచనముల ఆధారముగా గత ఖుత్బాలలో నేను ప్రస్తావించియుంటిని. వారి విద్యా నిధులలోని కొన్ని సూచనలను వారి వచనముల ఆధారముగా నేడు ప్రవేశపెట్టెదను. వీటిలో అల్లాహ్ సామీప్య వాస్తవము, దానిని పొందు కొన్ని పద్ధతులు, దాని ప్రాధాన్యత, తన సంస్థ దానిని పొందవలెనను ఆశలను వారు వ్యక్తపరచిరి.

నిజమైన పుణ్యము అల్లాహ్ ఉనికిలోనే గలదు, అతని వైపు నుండే పుణ్యము వచ్చునను విషయ జ్ఞానము అల్లాహ్‌ను పొందుటకు అవసరమని స్పష్టము చేసిరి. అల్లాహ్ బోధనను పాటించుటతో అది లభించును. ఫలితముగా దైవ బహుమతులు, అతని సామీప్యము కలుగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

అల్లాహ్ తప్ప సంపూర్ణముగా మరెవ్వరు పుణ్యులు కాదు. ఉత్తమ ప్రవర్తనలు, పుణ్యములన్నియు అతనితోనే నిరూపితమైనవి. ఎవరైనా తన మనస్సు, కోరికను అంతము చేసి ఆ సర్వ మేలు గల ఉనికి నుండి సామీప్యము పొందునో అంతే దైవ ప్రవర్తనలు అతని మనస్సుపై ప్రకాశించును. కావున దాసునికి లభించు విశిష్టతలు, స్వచ్ఛమైన నడవడి దైవ సామీప్యముతోనే లభించును. సృష్టి తనంతట తాను శూన్యమైనందున ఇటులనే జరగవలసి యుండెను. పవిత్ర ఖురాన్‌ను పూర్తిగా అనుసరించిన వారి హృదయాలపైనే దైవ ఉన్నత ప్రవర్తనల కాంతి పడును.

దైవ సామీప్య పద్ధతి గురించి మరో చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ మోసపోడు. అతని ప్రేమలో సహజముగా చేపల వలె ఈదుచు, అతనికే అంకితమై, అతని విధేయతలోనే లీనమగు వారినే సమీపులుగా చేసుకొనును. అల్లాహ్ పద్ధతేమనగా తన ప్రేమ కలిగిన వారిని పవిత్రము చేయుచున్నాడు. కాని నిజమైన పవిత్ర, పరిశుద్ధ చెలిమ అల్లాహ్‌యే. ఎవరైతే స్మరణ, ప్రార్థన, ప్రేమతో అతన్ని సదా గుర్తుంచుకొందురో అల్లాహ్ తన లక్షణమును వారిపై వేయును. అల్లాహ్ ఉనికిలో గల స్వచ్ఛమైన దానిని అప్పుడు వారు ఛాయ రూపముగా కొంత భాగము పొందుదురు.

మరల ఇట్లనిరి. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించినప్పుడే అల్లాహ్ మన ముందుంచిన ఈ ఉత్తమ ప్రవర్తనలు లభించును. అల్లాహ్ సామీప్యమును పొందు మార్గము, మార్గదర్శనము, విద్యతో ముడిపడివున్నవి. వారిట్లనిరి.

ప్రవక్తల నాయకున్ని అనుసరించనిదే గొప్ప స్థానములు లభించుననుట అటుంచితే నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తప్ప సన్మార్గపు అల్ప స్థానము కూడ మానవునికి లభించదని మా విశ్వాసము. మన నబీ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన, సంపూర్ణ ఆచరణ లేనిదే గర్వకారణమైన, పరిపూర్ణమైన ఏ గౌరవము, సామీప్యము లభించదు.

ఇస్లాం వాస్తవమేమిటి, ఒక ముస్లిం ఎట్లుండవలెను, అల్లాహ్ సామీప్యపు ఏ స్థాయి వరకు ఒక ముస్లిం చేరవలెనో వారిట్లు తెలిపిరి. బలిదానపు మేక వలె తన మెడను అల్లాహ్ ముందుంచుట ఇస్లాం వాస్తవికత. తన కోరికలన్నిటిని వదులుట, దైవ కోరిక, సంతోషములో లీనమగుట. అల్లాహ్‌లో మునిగి తనపై ఒక మరణమును తెచ్చుకొనుట. మరో దానిపై ఆధారపడక అతని స్వంత ప్రేమతో సంపూర్ణ రంగు పొంది కేవలము ప్రేమోత్సాహముతో అతని విధేయత వహించుట. అతనితోనే దర్శించు కనులను, అతనితోనే విను చెవులను పొందుట. అతని వైపే శ్రద్ధ వహించు హృదయము కల్పించుకొనుట, అతని కదలికతోనే పలుకు నాలుక పొందుట. ఈ స్థానము పైనే సర్వ పుణ్యము అంతమగును. తమపై మోపిన బాధ్యతలన్నిటిని మానవ శక్తులు మొత్తం నిర్వర్తించును.

పశ్చత్తాపపు రెండు మార్గాలను తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

విశ్వాస పునాదులు దృఢమగు పశ్చత్తాపమునకు పవిత్ర ఖురాన్‌లో రెండు అర్థములు గలవు. తమ హృదయమును దైవ ప్రేమలో దృఢపరచి విడిగా వున్నప్పుడు ఉద్రేకము పొందు పాపములను అల్లాహ్‌తో సంబంధమేర్పరచుకొని నిరోధించవలెను. అల్లాహ్‌లో లీనమై అతని సహాయమును కోరుట ఇది సమీపుల పశ్చత్తాపము. పశ్చత్తాపపు రెండవ రకమేమనగా పాపము నుండి దూరమై అల్లాహ్ వైపు పరుగెత్తుట. పవిత్ర పోషణ పొంది పాపపు ఎండిన, క్షీణత నుండి విముక్తి పొందుటకు భూమిలో వృక్షము నాటబడినట్లు అల్లాహ్ ప్రేమ బంధీ కావలెను. ఈ రెండు స్థితులను పశ్చత్తాపముతో గుర్తించబడెను.

సామీప్యపు స్థానములను వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ఏకేశ్వరుని సామీప్యపు, బంధపు స్థానములు వివిధములైనవి. (అల్లాహ్‌ను కలిసేందుకు సామీప్యపు, బంధపు స్థానములు వేర్వేరు గలవు) కనుక ఒక వ్యక్తి అల్లాహ్ సమీపుడైనను అల్లాహ్ సామీప్యము, ప్రేమలో చాలా అధిక స్థానము గల వ్యక్తితో పోటీ పడినప్పుడు అల్లాహ్ సామీప్యపు అల్ప స్థానము గల వ్యక్తి నాశనమై అవిశ్వాసముపై మరణించును. మూసాకు పోటీగా బలఅమ్ బావూర్ సంఘటన ఇటులనే సంభవించెను.

దైవ సామీప్యపునకు కారణమైన దుఆ గురించి వారిట్లనిరి.

విశ్వాసి కూర్చొని వున్న తియ్యని చెలిమ లాంటిది దుఆ. ఆ చెలిమ నుండి తను కోరినప్పుడల్లా తన దాహమును తీర్చుకొనవచ్చును. నీరు లేనిదే ఒక చేప జీవించనట్లు విశ్వాసి నీరు దుఆ, అది లేనిదే అతడు జీవించలేడు. ఈ దుఆకు సరైన సందర్భము నమాజ్. అనగా దుఆకు సరైన సమయము నమాజ్. వాస్తవముగా ఇదే సరైన దుఆను నేర్పును. విశ్వాసికి ఇందులోనే సంతృప్తి, ఆనందము లభించును. దుష్టునికి ఒక దుష్టత్వములో ఎంత అధిక స్థాయి ఆనందము లభించునో అది విశ్వాసికి నమాజ్‌లో

లభించు సంతృప్తి, అనందమునకు ఎదురుగా అల్పమైనది. దుఆలో లభించు అతిపెద్దది అల్లాహ్ సామీప్యము. మానవుడు దుఆతోనే అల్లాహ్ సమీపమునకు చేరును, అతన్ని తన వైపు ఆకర్షించును.

కావున అల్లాహ్ సామీప్యము పొందుటకు నమాజ్ హక్కును నిర్వర్తించుట కూడ తప్పనిసరి. అల్లాహ్ సామీప్యము పొందుటకు సాధారణముగా సత్కర్మలు చేయుట గురించి శ్రద్ధ వహించవలెనని మరల వారిట్లనిరి.

సత్కర్మ ఎంతో పెద్ద అనుగ్రహము. సత్కర్మతో దేవుడు సంతృప్తి చెందును. ఏకేశ్వరుని సామీప్యము లభించును. మద్యపు తుది చుక్కలో మత్తు వున్నట్లే సత్కర్మ శుభములు దాని అంతములో దాగి వుండును. తుది వరకు చేరి, సత్కర్మను ఉత్తమ స్థితికి చేర్చు వ్యక్తి ఈ శుభములతో ప్రయోజనము పొందును. కాని మధ్యలోనే సత్కర్మను వదిలి, నిర్ణీత ఉత్తమ స్థితి వరకు చేర్చని వాడు ఈ శుభములను పొందలేడు. అల్లాహ్ సామీప్యము పొందుటలోనే మానవునికి ధనము, శుభము గలదు. అల్లాహ్ సామీప్యుడైనప్పుడు వేలాది శుభములు అతనిపై పడును. భూమి నుండి కూడ ఆకాశము నుండి కూడ అతనిపై శుభములు పడును. ఖురైషీలు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతము చేయుటకు ఎంత కృషి చేసిరి. వారొక జాతిగా యుండగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా నుండిరి. కాని ఎవరు సఫలమైరి, ఎవరు అసఫలమైనారో చూడుము ! సహాయము, బలపర్చుటయే దైవ సమీపుల గొప్ప చిహ్నము.

సామీప్యము పొందు ప్రమాణము వైపు మన శ్రద్ధను మరల్చుచు వారిట్లనిరి.

దైవ శాపముతో అధికాధికముగా భయపడుము. అతడు పవిత్రుడు, అభిమానము గల వాడు. అతని నామము కొరకు అభిమానము లేని ప్రతి వ్యక్తి అతని సామీప్యము పొందలేడు. ప్రపంచముపై శునకములు, చీమలు, గ్రద్దల వలె పడువారు ప్రపంచముతోనే సుఖము పొందియున్నారు. వారు అతని సామీప్యము పొందలేరు. ప్రతి అపవిత్ర నేత్రము అతని నుండి దూరమున గలదు. ప్రతి అపవిత్ర హృదయమునకు అతని గురించి అవగాహన లేదు. అతని కొరకు అగ్నిలో వున్నవాడు అగ్ని నుండి మోక్షము పొందును. అతని కొరకు ఏడ్చు వాడు హాస్యించును. అతని కొరకు ప్రపంచమును వీడిన వానికి అది లభించును. మీరు సహృదయము, పూర్తి స్వచ్ఛత, ఉత్సాహ పాదముతో దైవ మిత్రులగుము! అతడు కూడ మీ మిత్రుడగును. ఆకాశముపై మీరు కరుణించబడుటకు మీ క్రింది వారి, మీ భార్యల, మీ సోదరులపై మీరు కరుణించుము. అతడు మీ వాడగుటకు మీరు వాస్తవముగా అతనివారగుము.

అల్లాహ్ తమ సమీపుల కొరకు ఎట్లు అభిమానమును వ్యక్తపరచునో, వ్యతిరేకులను ఎట్లు అంతము చేయునో వారిట్లు నుడివిరి.

అవమానము, బాధాకర విషయము అంతిమ దశకు చేరినప్పుడు, అల్లాహ్ సామీప్యము పొందినప్పుడు అల్లాహ్ అతని కొరకు అభిమానము ఎట్లు వ్యక్తపరచుననగా ! అవమానము, బాధాకర విషయము చివరి దశకు చేరినప్పుడు, అల్లాహ్ దృష్టిలో గల పరీక్ష జరిగినప్పుడు అల్లాహ్ అభిమానము మిత్రుల కొరకు ఉద్రేకము చెందును. వారిని బాధితులుగా పొందును. వారు దౌర్జన్యము చేయబడిరి, దూషించబడిరి, అనవసరముగా అవిశ్వాసులనబడిరి, క్రూరులచే హింసించబడిరని అల్లాహ్ వారి వైపు చూడును. తన పద్ధతి పూర్తి చేయుటకు, తన కరుణ చూపుటకు, తన పుణ్య దాసులకు సహాయము చేయుటకు అతడు

నిలుచును. సంపూర్ణముగా అల్లాహ్ వైపు దృష్టి సారించి, ఉదయం సాయంత్రం అతని ఆస్థానములో ఏడ్చవలెనని వారి మనసులో ఆలోచన పుట్టించును. ఈ విధముగనే అతని పద్ధతి తన సమీపుల కొరకు కొనసాగుతుంది. అంతిమముగా ధనము, సహాయము వారికి లభించును. అల్లాహ్ వారి శత్రువులను పులుల, చిరుతల ఆహారముగా చేయును. ఈ విధముగనే విశ్వసనీయత గల వారి కొరకు అల్లాహ్ పద్ధతి గలదు. వారు వృధా చేయబడరు, అవమానించబడరు. శుభము, గౌరవము వారికందించబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో కూడ నిశ్చయముగా అల్లాహ్ ఇటులనే వ్యవహరించినట్లు మనము చూచితిమి. శత్రువులను అతడు నీచముగా అవమానించెను. ఒక్క సారి, రెండు సార్లు కాదు అనేక సార్లు, వివిధ ప్రాంతములలో, దేశములలో అహ్మదియ్య శత్రువుల అవమానము, నీచమును మనము చూచితిమి. కనుక నేడు కూడ మనము ఈ దృశ్యాలను చూస్తూనే వున్నాము. అహ్మదియ్య వ్యతిరేకులపై ఇన్షాఅల్లాహ్! తప్పక అల్లాహ్ కొరడా ఝులిపించునని నేను సంస్థ సభ్యులకు, ప్రత్యేకముగా పాకిస్తాన్ అహ్మదీయులకు తెలుపుచున్నాను. చిన్న స్థాయిలో దీని దృశ్యాలను మనము చూచుచునే వున్నాము, ఈ దృశ్యాలను పెద్ద స్థాయిలో చూడాలంటే పాకిస్తాన్‌లో నివసించు ప్రతి అహ్మది, పాకిస్తాన్‌తో సంబంధమున్న ప్రతి అహ్మది అల్లాహ్ సామీప్యము, బంధములో ముందుకు వెళ్ళవలసిన అవసరమున్నది. ప్రపంచమును వెనుకకు నెట్టి అల్లాహ్ సామీప్యములో ముందుకు వెళ్ళుము. ఈ దృశ్యాలను తొందరగా చూచుటకు మనము ముందుకు వెళ్ళే ప్రయత్నము చేయవలెను. ప్రపంచములో షైతాన్ పాలన అంతమగుటకు, అల్లాహ్ సమీపుల పాలన ఏర్పడుటకు ప్రపంచ అహ్మదీయులు కూడ సాధారణముగా ఇటువైపు శ్రద్ధ వహించవలసి వున్నది. ఈ దుఆలు చేయు అనుగ్రహము అల్లాహ్ మనకు కల్గించుగాక! అల్లాహ్ సమీపులలో చేరు అనుగ్రహము మనకు కల్పించుగాక! (ఆమీన్)

*Telugu Desk,*
*Nazarat Nashr-o-Ishat Qadian*
*Ahmadiyya Mohalla,*
*Po: Qadian, Dist: Gurdaspur,*
*Pin: 143 516, Punjab*